ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం

బుధవారం,జూలై,29,2026

పేజీలు : 8

## రోడ్డు ప్రమాదంలో గాయాలు- పరామర్శించిన మాజీ మేయర్.

ప్రజా దర్బార్ ఖమ్మం జూలై 28…( ప్రతినిధి)ఖమ్మం నగరంలో మూడు వారాల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి స్థంభాద్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పురుగుమందుల కంపెనీ సేల్స్‌మ్యాన్ వసంతరావును మాజి మేయర్ పునకొల్లు నీరజతొ పాటు ఆయన సహోద్యోగులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, డీలర్లు, పురుగుమందుల వ్యాపారులు పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ తమ వంతు ఆర్ధిక సహాయం అందజేశారు.భవిష్యత్తులో కూడా వసంతరావు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు.

### రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేస్తున్న

# రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జులై 28 (ప్రజా దర్బార) నాగర్‌కర్నూలు జిల్లా కోడేరు మండలంలోని కోడేరు రైతు వేదికలో రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ వీక్షించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన, అనంతరం రైతు నేస్తం కార్యక్రమం 100 ఎపిసోడ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ. రైతులకు సరైన సమయంలో సరైన సాంకేతిక సలహాలు అందించడం ద్వారా వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు తీసుకురావచ్చని తెలిపారు. రైతులు సంప్రదాయ సాగు విధానాలతో పాటు శాస్త్రీయ పద్ధతులను అవలంబిస్తే ఉత్పాదకత పెరగడంతో పాటు సాగువ్యయాన్నికూడాతగ్గి ంచుకోవచ్చన్నారు.ప్రతి మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు, వ్యవసాయ అధికారులు నేరుగా రైతులతో మాట్లాడి పంటల సాగు, తెగుళ్ల నివారణ, వాతావరణ మార్పులు, నీటి యాజమాన్యం, వ్యవసాయ యాంత్రీకరణ, ఉద్యాన పంటలు, పశుసంవర్ధక రంగం, మత్స్యశాఖ, ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ సాగు, విలువ ఆధారిత వ్యవసాయం వంటి అనేక అంశాలపై సమగ్ర అవగాహ న కల్పిస్తున్నారని చెప్పారు.నాగర్ కర్నూల్ జిల్లాలో రైతు నేస్తం కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తోందని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన 100 ఎపిసోడ్ల ద్వారా దాదాపుగా లక్షన్నర మంది రైతులకు వ్యవసాయ సంబంధిత సాంకేతిక అంశాలపై శిక్షణ, అవగాహన కల్పించడం జరిగిందన్నారు. రైతులు తమ సందేహాలను నేరుగా నిపుణులను అడిగి నివృత్తి చేసుకునే అవకాశం కల్పించడం వల్ల ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా మారిందని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్ రాష్ట్రస్థాయి రైతు నేస్తం కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల సాగు విధానాలను మార్చుకోవాల్సిన అవసరాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారులు శాస్త్రవేత్తలు వివరించారు. అధిక దిగుబడులు సాధించేందుకు శాస్త్రీయ సూచనలను తప్పనిసరిగా పాటించాలని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ అవసరమైన సలహాలు, సేవలు అందించాలని కోరారు. రైతు నేస్తం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో విశేష కృషి చేసిన కోడేరు మండలానికి చెందిన ప్రగతిశీల రైతులు చీమర్ల వీరారెడ్డి, శెట్టిపల్లి లోకేశ్వర్, గడ్డంపల్లి బాలరాజులను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా శాలువాలతో సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. వ్యవసాయ రంగంలో వినూత్న పద్ధతులను అనుసరిస్తూ ఇతర రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నందుకు వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు.



అలాగే రైతులకు నిరంతరం సేవలందిస్తూ వ్యవసాయ శాఖ కార్యక్రమాల అమలులో కీలకపాత్ర పోషిస్తున్న కొమ్ము జనకిరాములు (ఏఈఓ, గంట్రావుపల్లె), అజ్జమోని రాధిక (ఏఈఓ, తెల్కపల్లి)లను కూడా ఘనంగా కలెక్టర్ ఈ సందర్భంగా సన్మానించారు. రైతులకు క్షేత్రస్థాయిలో సాంకేతిక సూచనలు అందిస్తూ వ్యవసాయ అభివృద్ధికి కృషి చేస్తున్న అధికారులు అభినందనీయులని కలెక్టర్ తెలిపారు.పంటల ఎంపికలో స్థానిక వాతావరణ పరిస్థితులను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారులు సూచించే శాస్త్రీయ సలహాలను పాటించాలని రైతులకు సూచించారు.రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రతి వారం రైతులకు వ్యవసాయ విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలు, వివిధ శాఖల నిపుణులు, వ్యవసాయ అధికారులు ప్రత్యక్షంగా సాంకేతిక సూచనలు అందించడం వల్ల గ్రామీణ స్థాయిలో రైతుల్లో శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహన గణనీయంగా పెరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు వెంటనే పరిష్కార మార్గాలు లభిస్తున్నాయని, వ్యవసాయంలో ఆధునిక పద్ధతుల అమలు విస్తరిస్తోందని,రైతుల ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్ధవంతంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రశేఖర్, కొల్లాపూర్ డివిజన్ ఆర్టికల్చర్ అధికారి లక్ష్మణ్, కోడేరు స్థానిక సర్పంచ్ ఎన్ మహేష్ రెడ్డి, కొల్లాపూర్ ఏడీఏ చిన్న హుస్సేన్, కోడేరు వ్యవసాయ అధికారి జ్యోతి, పెద్దకొతపల్లి వ్యవసాయ అధికారి శిరీష, వ్యవసాయ విస్తరణ అధికారి మధుసూదన్ రెడ్డి, ఇతర వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి - జిల్లా కలెక్టర్

నల్లగొండ జులై 28 (ప్రజాదర్బార్)సీజనల్ వ్యాధులను ఎదుర్కోవడంలో వైద్య బృందాలు ఎప్పటికప్పుడు చురుకుగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఐఏఎస్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.ప్రత్యేకించి జ్వరం, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటివి వస్తే తక్షణ చికిత్స అందించేందుకు మలేరియా, ఫీవర్ బృందాలు చురుకుగా పని చేయాలని చెప్పారు.రానున్న 2,3 రోజులు రాష్ట్రంలో అక్కడక్కడ అధిక వర్షపాతం నమోదయ్యే ఆస్కారం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు రాష్ట్ర విపత్తు నిర్వహణ సెక్రెటరీ తో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో వాతావరణ పరిస్థితిలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వాతావరణ పరిస్థితులను సమీక్షిస్తూ జిల్లాలో ఒకవేళ అధిక వర్షాలు నమోదైనట్లైతే ఎక్కడా రహదారి వ్యవస్థ దెబ్బతినకుండా ఆర్ అండ్ బి ,పంచాయతీరాజ్ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు.జ్వరం, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులకు తక్షణ చికిత్స అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో మందుల అందుబాటు, చికిత్సలకు అవసరమైన ఏర్పాట్లపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో సమీక్షించారు.మలేరియా ప్రాజెక్ట్ అధికారులు క్షేత్రస్థాయిలో తిరగాలని, ప్రత్యేకించి మున్సిపాలిటీలపై దృష్టి సారించి ప్రతి మంగళ, బుధ,



గురువారాలు మున్సిపాలిటీలలో పర్యటించాలని ,శుక్ర, శనివారాలు గ్రామపంచాయతీలలో పర్యటించాలని ఆదేశించారు.టెలికాన్ఫెరెన్స్ కు జిల్లా రెవిన్యూ అధికారి దశరథ్ ,రోడ్లు, భవనాల శాఖ ఎస్ ఈ పున్న మోహన్, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి,డి ఎం హెచ్ ఓ డాక్టర్ రాహుల్ ,జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్,జిల్లా మలేరియా అధికారి,తదితరులు హాజరయ్యారు.

# ఆదిలాబాద్ ఎయిర్పోర్టు నిధుల విడుదల పట్ల బిజెపి నాయకుల సంబరాలు



ఆదిలాబాద్‌ప్రతినిధి, ప్రజాదర్బార్ జులై 28 :ఆదిలా బాద్ లో ఎయిర్పోర్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల సోమవారం బీజేపీ శ్రేణులు సంబరాలు జరు పుకున్నారు. స్థానిక కలెక్టర్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకులు జోగు రవి మాట్లాడుతూ ఎయిర్పోర్ట్ భూసేకరణ కోసం నిధులు కేటాయిస్తూ జీవో జారీ చేయడం హర్షనీయమని పేర్కొన్నారు. స్థానిక ఎంపీ,ఎమ్మెల్యే నిరంతరం ఏర్పోర్ట్ ఏర్పాటు కోసం ఎంతో శ్రమిస్తున్నారని కొనియాడారు. ఇప్పటికైనా ప్రతిపక్షాలు అభివృద్ధికి సహకరించి రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, గంటా జీవన్, రాకేష్,దినేష్ మటోలియ,హనుమన్న, పోశాలు, ఆకుల ప్రవీణ్, కృష్ణ యాదవ్, సూర్యకిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల కోసం గ్రామదేవతలకు జలాభిషేకం

మోటకొండూరు,ప్రజాదర్బార్ జూలై 28: మోటకొండూరు మండలంలోని చందేపల్లి గ్రామంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు,జలాభిషేకాలు నిర్వహించారు.పండిట్ ఆకుల కోటేశ్వర్ పంతులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ కప్ప కాముదు ఆడి వరుణదేవుడిని ప్రార్థించారు.గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సకాలంలో వర్షాలు కురవాలని మొక్కులు చెల్లించారు.

# కుకునూర్ పల్లి రైతువేదికలో విత్తనల మేళా కార్యక్రమం

కొండపాక, ప్రజాదర్బార్, జులై 28: ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం అనిశ్చితి వలన తక్కువ నీటి అవసరం ఉన్న పంట సాగు ను ప్రోత్సహించే దుకుసోమవారం రోజు కుకునూర్పల్లి రైతువేదికలో విత్తన మేళా కార్యక్రమంనిర్వహించడం జరిగింది. ఈ విత్తన మేళాలో కంది ,పెసర,మినుము,జొన్న , అలసంద, విత్తనాలను అందుబాటులో ఉంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజనల్ అధికారి, బాబు నాయక్, కొండపాక ఎఎంసి చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ, మహబూబ్ అలీ , ఎంపివో నాగభూషణం, వ్యవసాయ అధికారి గోవిందరాజు, ముద్దాపూర్ సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, ఏఈవోలు మలం ఐలయ్య ,విత్తన డీలర్లు,రైతులు పాల్గొన్నారు.

# అభినయ్ గౌడ్ నాయకత్వంలో బీజేవైఎంను బలోపేతం చేయాలి : డా. మల్గారి వైభవ్ రెడ్డి

చేవెళ్ల, జూలై 27 (ప్రజాదర్బార్): నూతనంగా బాధ్యతలు చేపట్టిన రంగారెడ్డి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు అభినయ్ గౌడ్ నాయకత్వంలో జిల్లాలో బీజేవైఎంను మరింత బలోపేతం చేసి యువతను పార్టీ సిద్ధాంతాలకు చేరువ చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. మల్గారి వైభవ్ రెడ్డి అన్నారు.సోమవారం అభినయ్ గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థాగత బలోపేతానికి సంబంధించిన పలు సూచనలు చేశారు. యువతలో సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలపర్చాలని సూచించారు. అలాగే జిల్లాలోని ప్రతి మండలం, మున్సిపాలిటీలో బీజేవైఎం కార్యకలాపాలను చురుకుగా నిర్వహించి యువతను



పార్టీతో అనుసంధానం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మున్సిపల్ బీజేవైఎం నాయకులు ఇంద్రసేనారెడ్డి, అర్రపల్లి అశోక్, అభిషేక్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, బండారి చంద్రశేఖర్ రెడ్డి, జయసింహారెడ్డి, వడ్డే గణేష్, గోవర్ధన్, బీజేపీ సీనియర్ నాయకుడు వెంకటేష్ పాగతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన జిల్లా అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజావాణికి 6 వినతులు

## సంబంధిత శాఖలు త్వరితగతిన పరిష్కరించాలి: ఆర్డీవో

చేవెళ్ల, జూలై 27 (ప్రజాదర్బార్): ప్రజావాణిలో అందిన వినతులను త్వరితగతిన పరిష్కరించాలని చేవెళ్ల రెవెన్యూ డివిజనల్ అధికారి పార్థసారథి సింహారెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేవెళ్ల రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రతి సోమవారం నిర్వహించే 'ప్రజావాణి' కార్యక్రమం సోమవారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు ఆర్డీవో పార్థసారథి సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మొత్తం 6 వినతులు అందాయి. వాటిలో రెవెన్యూ శాఖకు 2, పెన్షన్లకు సంబంధించినవి 3, ఎస్సీ సంక్షేమ శాఖకు 1 వినతి వచ్చినట్లు అధికారులు తెలిపారు. అందిన



వినతులను సంబంధిత శాఖలకు పంపించి, వాటిని నిబంధనల మేరకు త్వరితగతిన పరిశీలించి తగిన నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రతి వినతిపై తీసుకున్న చర్యలు, పరిష్కార వివరాలను నేరుగా వినతిదారులకు తెలియజేసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో పార్థసారథి సింహారెడ్డి విజ్ఞప్తి చేశారు.

# నూతన హెచ్ఎస్ఓ నరేందర్ రెడ్డికి ఘన సన్మానం

చేవెళ్ల, జులై 28 (ప్రజాదర్బార్): ప్రజలకు సత్వర, పారదర్శక పోలీసు సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు విశేష కృషి చేయాలని అల్లవాడ గ్రామ సర్పంచ్ జుట్టు లావణ్యయాదయ్య ఆకాంక్షించారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం అల్లవాడ గ్రామపంచాయతీ సర్పంచ్ జుట్టు లావణ్యయాదయ్య,ఉప సర్పంచ్ చింతకింది మధుసూదన్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులతో కలిసి చేవెళ్ల ఫ్యూచర్ సిటీ పోలీస్ స్టేషన్ నూతన హెచ్ఎస్ఓ నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జుట్టు లావణ్య-యాదయ్య మాట్లాడుతూ, నూతనంగా బాధ్యతలు చేపట్టిన నరేందర్ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకంగా విధులు నిర్వహించాలని, గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను సానుభూతితో విని చట్టబద్ధంగా పరిష్కరించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని మరింత చూరగొనాలని ఆకాంక్షించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ ప్రజల సహకారంతో సమర్థవంతమైన పోలీసింగ్‌ను అమలు చేస్తూ ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.గ్రామంలో సిసి కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు.ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అందరికీ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు చాకలి విజయ, సామ ప్రసన్న, జుట్టు మాణిక్ ప్రభు, శివగళ్ల రాధిక, తిరుమలి శ్రీనివాస్, మాల పద్మమ్మ, ఖానాపురం రామకృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వర్షాభావానికి అనుగుణంగా విత్తన మేళా



చేవెళ్ల, జూలై 27 (ప్రజాదర్బార్): వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుకు అనువైన విత్తనాలను అందుబాటులో ఉంచేందుకు చేవెళ్ల రైతు వేదికలో సోమవారం నుంచి మూడు రోజులపాటు ప్రత్యేక విత్తన మేళా నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ విత్తన మేళాలో తక్కువ నీటితో, తక్కువ కాలంలో పండే కందులు, పెసర, మినుములు, ఆముదం విత్తనాలతో పాటు వివిధ రకాల కూరగాయల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల్లో రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుని సాగు చేపట్టేందుకు ఈ మేళా ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. చేవెళ్ల మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అవసరమైన విత్తనాలను పొందాలని మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ రైతులకు విజ్ఞప్తి చేశారు

## మొక్కల పెంపకం.. ప్రతి ఒక్కరి బాధ్యత:

మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని సర్పంచ్ గౌరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో మంగళవారం వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి రెండు మొక్కల చొప్పున నాటాలని, నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యత సైతం తీసుకోవాలన్నారు. మొక్కల పెంపకంతో అటవీ శాతం పెరిగి పర్యావరణ సమతుల్యత సాధ్యమవుతుందన్నారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి సంరక్షించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ సుర్కంటి అనూప్ రెడ్డి, వార్డు సభ్యులు ఊదరి రమేష్, బొమ్మ అమరావతి, పంచాయితీ కార్యదర్శి సుధాకర్ శర్మ పాల్గొన్నారు.



# గ్యాస్ సిలిండర్ దొంగలను అరెస్టు చేసిన సంగెం ఎస్ఐ కే వంశీకృష్ణ



సంగెం ప్రజాదర్బార్ జులై 28:దొంగల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల సంగెం మండల కేంద్రంలో గత ఇరవై రోజుల క్రితం సంగెం గ్రామానికి చెందిన పేరాల లక్ష్మీ నారాయణ ఇంటి మెట్ల పై ఉంచిన ఖాళీ భారత్ గ్యాస్ సిలిండర్ ను అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు టివి ఎస్ స్కూటీ పీ పి, ప్లస్, ఏపీ 36 ఏఎం 9 5 7 3 బండి పై వచ్చి దొంగలించరు ఈ దృశ్యం సిసి కెమెరా లో  రికార్డు అయింది ఈ దీని క్షుణంగా పరిశీలించిన సంగెం పోలీస్ బృందం నిందితులను గుండేటి రాజకుమార్ మంకాళి రవి వారిని గుర్తించి మంగళవారం రోజు అరెస్టు  చేశారు ఈ పర్వతగిరి సీఐ రాజగోపాల్ మాట్లాడుతూ కేసు అత్యంత వేగంగా చదివి సేదించిన సంగెం ఎస్ఐ, కే వంశీకృష్ణను అలాగే దర్యాప్తులో కీలకంగా పనిచేసిన పోలీస్ కానిస్టేబుల్ శ్రవణ్ కుమార్, అమీర్ బాబా భాష లను ప్రత్యేకంగా ప్రశంసించారు అలాగే  ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి ఈ కేసు సీసీ కెమెరాలు వల్లే ప్రధాన ఆధారంగా చేసుకుని పోలీసులు బృందం వార్ని  గుర్తించడంలో చాకనిక్యంగా పనిచేశారు అందువల్ల మండల ప్రజలు గమనించి ఇంటి యజమానులు దుకాణదారులు చిరు వ్యాపారులు విద్యాసంస్థలు ఫంక్షన్ హాల్స్ ఇతర సంస్థలు తమ దుకాణాల వద్ద రోడ్డు వైపు కల్పించే విధంగా నాణ్యమైన సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని ఈ పర్వతగిరి  సిఐ, సంగెం పోలీసులు బృందం పాల్గొన్నారు.


# బీజేపీ మండల కార్యవర్గ సమీక్ష సమావేశం



మంగపేట, జూలై 28(ప్రజాదర్బార్): ములుగు జిల్లా మంగపేట మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు రావుల జానకిరావు అధ్యక్షతన బీజేపీ మండల కార్యవర్గ సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బాలరాం,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భూక్యా జవహర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీలమంతుల రవీంద్రాచారి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అలాగే మండలంలోని ప్రజా సమస్యలు,బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం, 2026 ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సర్వే అంశాలపై సమీక్ష నిర్వహించారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి నాయకుడు కార్యకర్త సమిష్టిగా పనిచేస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రామిడి సురేష్ పటేల్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాకనాటి వెంకటరెడ్డి, కున్నం వెంకటరెడ్డి,మాజీ మండల అధ్యక్షులు యర్రం వీరన్ కుమార్, జిల్లా బీజేవైఎం కార్యదర్శి కట్టుకోజు ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శులు బొల్లి కొండ, సాంబయ్య, నిడదవోలు శ్రీనివాస్, బడే జగన్మోహన్, మండల కార్యదర్శులు కుండారపు రోహిత్ కుమార్, ఇస్లావత్ శివకుమార్,బట్ట సతీష్, బూత్ అధ్యక్షులు, మహిళా నాయకురాలు కాక లక్ష్మితో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెక్కొండ రైతు వేదికలో రైతునేస్తం100వ ఎపిసోడ్ మండల వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు

నెక్కొండ ప్రజాదర్బార్ జులై28 తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి  తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సురేంద్ర మోహన్, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి ల ద్వారా అందిస్తున్న రైతునేస్తం 100వ ఎపిసోడ్ ను నెక్కొండ మండల కేంద్రంలోని రైతువేదికలో ప్రత్యేకంగా రైతుల కోసం వీడియో కాన్ఫరెన్స్ ను ఏర్పాటు చేసారు. మండల సొసైటీ చైర్మన్ చల్ల శ్రీపాల్ రెడ్డి, సూరిపల్లి సొసైటీ మదాటి శ్రీనివాస్ తో పాటు నెక్కొండ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, అప్పలరావుపేట గ్రామ సర్పంచ్ ఉడుగుల అశోక్, అజ్మీరా మంగ్యా తండా సర్పంచ్ వెంకట్ తో పాటు మండల వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు, వివిధ గ్రామాల వ్యవసాయ విస్తరణ అధికారులు హాజరై వీడియో కాన్ఫరెన్స్ ను వీక్షించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వ్యవసాయ శాఖ మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ప్రస్తుత ఎల్ నినో ప్రభావం వలన తక్కువ వర్షపాతం నమోదు అయ్యే అంచనా ఉన్నందున రైతులు తక్కువ నీటితో, తక్కువ పంటకాలం, రైతులకు ఎక్కువ ఆదాయం ఇచ్చు  ఆముదం, మినుములు, పొద్దుతిరుగుడు, జొన్నలు, బంతిపూలు, వివిధ రకాల కూరగాయలు సాగు చేసుకోవాలని అన్నారు. రానున్న రోజుల్లో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం పెంచుతు అధిక లాభాలు పొందాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన రాజోలి సర్పంచ్ గంగిరెడ్డి..!





అలంపూర్ నియోజకవర్గం, జూలై 28 (ప్రజాదర్బార్): 10 లక్షల ఎంపీ నిధులతో సిసి రోడ్ల నిర్మాణం పనులకు రాజోలి గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి మంగళవారం భూమి పూజ నిర్వహించారు. మండల కేంద్రమైన రాజోలిలోని న్యూ ప్లాట్స్ , తుమ్మలపల్లె కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ గంగిరెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో కాలనీలో సీసీ రోడ్లకు భూమి పూజ చేసి నిర్మాణం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంగిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి అంతర్గత రోడ్ల నిర్మాణం ఎంతో దోహదపడతాయని వారు పేర్కొన్నారు .ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో భాగంగా.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాలకు అభివృద్ధి నిధులు మంజూరు కావడం సంతోషకరమని సర్పంచ్ అన్నారు. కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం పనులు పూర్తయితే మాకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పులిపాటి దస్తగిరి , కోల్ కార్ హుసేన్, లక్ష్మీనారాయణ రెడ్డి, సంఘాల సంజీవరెడ్డి, శశి కుమార్, మోచి హుస్సేన్, లీలాప్రసాద్, సర్వేశ్వర్ రెడ్డి, చాంద్ పాషా, గోపాల్ రెడ్డి తదితర కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబట్‌పల్లి బస్ స్టాప్ ఆవరణలో బురద మయం.. ప్రయాణికులు, స్థానికుల అవస్థలు!

## అధికారులు స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి



(పలిమెల/మహాదేవపూర్ జూలై 28 (ప్రజాదర్బార్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహాదేవపూర్ మండలంలోని ముఖ ద్వారమైన అంబట్‌పల్లి గ్రామంలోని ప్రధాన రహదారి పరిస్థితి అధ్వానంగా తయారైంది. స్థానిక బస్ స్టాప్ ఆవరణ, స్వీట్ హౌస్, కిరాణా దుకాణాలు అదేవిధంగా బజ్జీల బండ్ల మధ్యలో ఉన్న రోడ్డు ఎటు చూసినా నిలిచిన మురుగునీటితో, బురదమయంగా మారి ప్రయాణికులకు, గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. చిన్నపాటి వర్షం పడినా చాలు... ప్రధాన రహదారి మొత్తం జలమయమై బురద కుంటను తలపిస్తోంది. బస్సుల కోసం గంటల తరబడి వేచి చూసే ప్రయాణికులు నిలబడటానికి కూడా చోటు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. మరోవైపు స్వీట్ షాపు, ఆహార పదార్థాల విక్రయ కేంద్రాల ముందే ఈ బురద, మురుగునీరు నిలిచి ఉండటంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. దీనికి తోడు దోమల బెడద ఎక్కువై ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రధాన మార్గం గుండా రోజూ వందలాది మంది ప్రయాణికులు, వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. నిత్యం రద్దీగా ఉండే ఈ వ్యాపార సముదాయాల మధ్య రోడ్డు ఇలా తయారవ్వడంతో అటు వ్యాపారులు, ఇటు వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తక్షణమే డ్రైనేజీ వ్యవస్థను క్రమబద్ధీకరించి, రోడ్డుకు శాశ్వత మరమ్మత్తులు చేపట్టి ఈ సమస్య నుంచి విముక్తి కలిగించాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సూరారం మెయిన్ రోడ్ బస్ స్టాప్ కు మరమతులు చేయండి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద కి వినతిపత్రం అందజేత,



ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, జూలై, 28, శిధిలవస్తకు గురైన సూరారం మెయిన్ రోడ్ బస్ స్టాప్ ను పునర్దించి మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ మంగళవారం పెట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ని మర్యాదపూర్వక కలిసి వినతి పత్రం అందజేసిన మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, బి ఆర్ఎస్ యువ నాయకులు కోలా శ్రీకాంత్ ముదిరాజ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూరారం మెయిన్ రోడ్‌పై ఉన్న బస్ స్టాప్ శిథిలావస్థకు చేరుకుని, సిమెంట్ రేకులు విరిగి ప్రజలకు ప్రమాదకరంగా మారిన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారుప్రతిరోజూ వందలాది మంది ప్రయాణికులు వినియోగించే ఈ బస్ స్టాప్‌ను తక్షణమే పునరుద్ధరించి, కొత్త సిమెంట్ రేకులతో మరమ్మతులు చేపట్టి, ప్రజలకు సురక్షితమైన వసతులు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారుఈ కార్యక్రమంలో, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి , కొల శ్రీకాంత్ ముదిరాజ్, పందిరి యాదగిరి, ప్రభాకర్, శివ గౌడ్, అనీఫ్ మరియు ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ఇండియా ఎక్సలెన్స్ కాన్ఫరెన్స్ అవార్డు అందుకున్న మేఘారెడ్డి

మునుగోడు జులై 28( ప్రజాదర్బార్ )కొంపల్లి గ్రామ నివాసి వేదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వేదిరే మేఘారెడ్డి మంగళవారం న్యూఢిల్లీ లో జరిగిన ఇండియా ఎక్సలెంట్ కాన్ఫరెన్స్ అవార్డు - 2026 ప్రధానోత్సవ కార్యక్రమంలో భారత ప్రభుత్వ కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుఖాంత మజుందార్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు. వెదిరే పూలమ్మ ఫౌండేషన్ పేరు మీద వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. మేఘా రెడ్డి ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.




# షాద్ నగర్ చౌరస్తాలో తప్పనున్న ట్రాఫిక్ కష్టాలు

## మెయిన్ జంక్షన్ వద్ద ఆక్రమణలు తొలగిస్తున్న అధికారులు




రంగారెడ్డి జిల్లా బ్యూరో 28 జూలై (ప్రజాదర్బార్):- నిత్యం ట్రాఫిక్ జామ్‌తో పాటు తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు శాశ్వత పరిష్కారం దిశగా మున్సిపల్ అధికారులు అడుగులు వేశారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా షాద్‌నగర్ ప్రధాన చౌరస్తా వద్ద మంగళవారం భారీగా ఆక్రమణల తొలగింపు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి స్వయంగా పర్యవేక్షించారు. చౌరస్తా వద్ద రోడ్డు ఇరుకుగా ఉండటం, ఆక్రమణల వల్ల వాహనాలకు సరిపడా స్థలం లేకపోవడంతో తరచుగా ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో మాస్టర్ ప్లాన్ ప్రకారం జంక్షన్‌ను వెడల్పు చేసి, సుగమ రాకపోకలు కల్పించేందుకు ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మెయిన్ రహదారికి అడ్డంగా ఉన్న షెడ్లు, షెల్టర్లు, అక్రమ నిర్మాణాలను యంత్రాల సహాయంతో తొలగించారు. కూల్చివేతల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఏసీపీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కొందరు స్థానిక వ్యాపారులు స్వచ్ఛందంగా తమ ఆక్రమణలను తొలగించుకున్నారు. కమిషనర్ సునీతారెడ్డి మాట్లాడుతూ "రోడ్డు విస్తరణ పూర్తయ్యాక ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రమాదాలు కూడా గణనీయంగా తగ్గుతాయి. కావున ప్రజల భద్రతకే పెద్దపీట వేస్తున్నట్లు వెల్లడించారు.

# అజ్ఞానాన్ని పారద్రోలే..గురు తేజం..
# గురువు లేనిదే విద్య లేదు. విద్య లేనిదే విముక్తి లేదు..!

## -నేడు గురు పూర్ణిమ.. వేదాలను లోకాలకు అందించిన..వేద వ్యాస మహా జయంతి-
## నేడు గురుబ్రహ్మ శ్రీ శ్రీ శ్రీ సతీషన్ నాయర్ గురుస్వామి విగ్రహ ప్రతిష్ట.

కొత్తూరు, జులై 28 (ప్రజా దర్బార్): అక్షరం నేర్పి అంతస్తు పెంచిన గురువు, జీవితానికి దిశ చూపిన దిక్సూచి, కోటి సూర్యుల కాంతితో అజ్ఞాన చీకటిని పారద్రోలిన మహనీయుడికి కృతజ్ఞతలు చెప్పుకునే రోజు రానే వచ్చింది. ఆషాఢ శుద్ధ పౌర్ణమి అయిన గురుపూర్ణిమను జూలై 29, 2026 బుధవారంన దేశవ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు. వేదాలను లోకానికి అందించిన వేదవ్యాస మహర్షి జయంతి కావడంతో ఈ రోజుకు "వ్యాసపూర్ణిమ" అనే పేరు కూడా ఉంది. ఉదయం 5.41 నుంచి 9. 47 గంటల వరకు పూజలకు అత్యంత శుభప్రదమైన సమయంగా పండితులు చెబుతున్నారు.

గురుపూర్ణిమ నేడే...వ్యాసజయంతి వేడుకలు.

అక్షరం నేర్పి అంతస్తు పెంచిన గురువు, జీవితానికి దిశ చూపిన దిక్సూచి, కోటి సూర్యుల కాంతితో అజ్ఞాన చీకటిని పారద్రోలిన మహనీయుడికి కృతజ్ఞతలు చెప్పుకునే పవిత్ర దినం రానే వచ్చింది. ఆషాఢ శుద్ధ పౌర్ణమి అయిన గురుపూర్ణిమను జూలై 29, 2026 బుధవారంన రాష్ట్రవ్యాప్తంగా భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు.

-వేదాలను లోకాలు అందించిన..


వేద వ్యాస మహర్షి.

వేదాలను లోకానికి అందించిన వేదవ్యాస మహర్షి జయంతి కావడంతో ఈ రోజుకు "వ్యాసపూర్ణిమ" అనే పేరు కూడా ఉంది. ఉదయం 5.41 నుంచి 9.47 గంటల వరకు పూజలకు అత్యంత శుభప్రదమైన సమయంగా పండితులు తెలిపారు.తిథి, ముహూర్తం వివరాలను చూసుకుంటే పంచాంగం ప్రకారం పౌర్ణమితిథి జూలై 28 సాయంత్రం 6:18 గంటలకు ప్రారంభమై జూలై 29 రాత్రి 8:05 గంటలకు ముగుస్తుంది. శాస్త్రోక్తంగా ఉదయ తిథిని ప్రామాణికంగా తీసుకుంటారు. 29వ తేదీనే గురు పూర్ణిమ ఆచరించాలని ధార్మిక నిపుణులు స్పష్టం చేశారు.

– వేదం అణువణువున రాగం.

వేదవ్యాస మహర్షి హిందూ సంప్రదాయంలో అత్యంత పూజనీయమైన మరియు ముఖ్యమైన మహా ముని.ఆయన గురించి ముఖ్యమైన చరిత్రలో లిఖించబడిన ప్రకారం పరాశర మహర్షి మరియు సత్యవతి దేవిల కుమారుడు. ఈయన అసలు పేరు కృష్ణద్వైపాయనుడు (నల్లని రంగులో ఉండి, ద్వీపంలో జన్మించడం వల్ల ఈ పేరు వచ్చింది).హిందూ పవిత్ర గ్రంథాలైన వేదాలను నాలుగు భాగాలుగా (ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అథర్వణవేదం) విభజించడం వల్ల ఈయనకు వేదవ్యాసుడు అనే పేరు వచ్చింది. రచయితగా ప్రపంచంలోనే అతిపెద్ద కావ్యమైన మహాభారతాన్ని వేదవ్యాస మహర్షి రచించారు. దీనిని వ్యాసుడు చెప్తుండగా వినాయకుడు లిఖించాడని





పురాణాలు చెబుతున్నాయి.మహాభారతంతో పాటు అష్టాదశ 18 పురాణాలు భాగవతాన్ని కూడా ఈయనే రచించారు.వ్యాస మహర్షి జన్మదినాన్ని మనం గురు పూర్ణిమ లేదా వ్యాస పూర్ణిమగా జరుపుకుంటాము. ఆయనను జగద్గురువుగా భావిస్తారు.చిరంజీవి గా నిలిచాడు.హిందూ పురాణాల ప్రకారం ఇప్పటికీ సజీవంగా ఉన్న ఏడుగురు చిరంజీవులలో వ్యాస మహర్షి ఒకరు.

– ఈ రోజు విశిష్టత.

నాలుగు వేదాలను విభజించి, మహాభారతం, 18 పురాణాలను మానవాళికి అందించిన వేదవ్యాసుడు ఈ రోజునే జన్మించారు. అందుకే ఆయన్ను "ఆదిగురువు"గా కొలుస్తారు.

–ఆదియోగి శివుడు..బుద్ధుని తొలి ధర్మబోధ..!

# గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు అత్యంత కీలకం:జిల్లా ఎస్పీ నరసింహ

సూర్యాపేట జిల్లా/ మేళ్లచెరువు,/ జూలై 28: (ప్రజా దర్బార్) సూర్యాపేట జిల్లా పోలీసు సూపరింటెండెంట్ నరసింహ ఐపీఎస్ మేళ్లచెరువు పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలలో భాగంగా సందర్శించి, రికార్డులు, మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు సిబ్బంది పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన పరేడ్‌ను ఎస్పీ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులతో కలిసి 250 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ప్రతి సంవత్సరం కనీసం ఒక మొక్కను నాటాలని, మొక్కలు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆక్సిజన్ అందించే అమూల్యమైన సంపద అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. మేళ్లచెరువు మండలం వ్యవసాయంతో పాటు పారిశ్రామిక రంగంలో కూడా వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఇతర రాష్ట్రాల నుంచి కూడా కార్మికులు ఇక్కడికి వస్తున్నారని ఎస్పీ చెప్పారు. భారీగా లారీల రాకపోకలు జరుగుతున్న నేపథ్యంలో పరిశ్రమలు, రహదారులు, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు అత్యంత అవసరమని, అవాంఛనీయ సంఘటనలను



అరికట్టేందుకు గ్రామాల వారీగా సీసీ కెమెరాల నెట్‌వర్క్‌ను బలోపేతం చేస్తున్నామని వివరించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని సూచించారు. కృష్ణా నది సమీపంలో ఉన్నప్పటికీ కృష్ణా బేసిన్‌లో నీటి లభ్యత తక్కువగా ఉందని, నీటి వినియోగంలో మితవ్యత పాటిస్తూ ప్రభుత్వానికి సహకరించాలని రైతాంగాన్ని కోరారు. గత మూడు సంవత్సరాల పోలీస్ స్టేషన్ పనితీరు, నేరాల తగ్గుదల, దొంగతనాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాలు, వాటి నివారణ చర్యలు, మహిళల భద్రత సామాన్య ప్రజల భద్రత అంశాలపై అధికారులకు సమగ్ర సూచనలు అందించినట్లు ఎస్పీ నరసింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి సిఐ ఎస్ఐ నవీన్ కుమార్ పోలీస్ సిబ్బంది జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయుడు నారపరెడ్డి పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

సూర్యాపేట జిల్లా/ కోదాడ/ జులై 28(ప్రజా దర్బార్): కోదాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల లో పెండింగ్ పనుల పూర్తికి 30 లక్షలు అనుమతి మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.సూర్యాపేట జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు, బెస్ట్ యాక్టివిటీస్ నిర్వహిస్తున్న కోదాడ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు పెండింగ్ పనులను 90 రోజుల్లో పూర్తి చేయాలని ఏఈ ఓబులేష్ ను కలెక్టర్ ఆదేశించారు.పదో తరగతి విద్యార్థులతో కలెక్టర్ ఎఫ్ ఏ 1 ఎగ్జామ్స్ నిర్వహిస్తున్న తీరు, సిలబస్ గురించి అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ విద్యా సంవత్సరం కష్టపడి చదివి, జిల్లాలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సూర్యనారాయణ, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుల డి. మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# తుప్పు పడుతున్న ఆధునిక వ్యవసాయ యంత్రాలు.



గద్వాల క్రైమ్ జూలై 28( ప్రజా దర్బార్): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో రైతులకు అవసరమైన పనిముట్లు వ్యవసాయ ట్రాక్టరు ఉన్న చోటు నుంచి మరో చోటకు కదలిక లేని యంత్రంగా రోటర్,పొలం దున్నె ఆధునిక వ్యవసాయ యంత్రాలు తుప్పు పడుతున్న పట్టించుకోనే నాధుడు లేదంటూ అటూఇటూ ముక్కున వేలు వేసుకొని రైతులు చూస్తూ ఆనందపడాల్సిన పరిస్థితి నెలకొంది.మండల మహిళా సమాఖ్య పరిధిలో ఈ యొక్క వ్యవసాయ యంత్రాలను రైతులకు అద్దె కు ఇచ్చి యంత్రాలు ఉపయోగించుకుంటే బాగుండేదని ప్రస్తుతం యంత్రాలు వాడుక లేకపోవడం ద్వారా ఉన్నచోటే పురాతన వస్తువులుగా మారుతున్నాయాని,ఇప్పటికైనా సంబంధిత మండల మహిళా సమైక్య మరియు వ్యవసాయ శాఖ అధికారులు ఈ యొక్క యంత్రాలను రైతులకు ఉపయోగపడే విధంగా దృష్టి సారించాలని ప్రజాదర్బార్ దినపత్రికతో రైతులు కోరారు.

# మోమిన్‌పేటలో న్యూ బ్రెజ్జా కారు లాంచింగ్

మోమిన్‌పేట జులై 27 ప్రజా దర్బార్. మోమిన్‌పేట మండల కేంద్రము లో వరుణ్ మోటార్స్ షోరూమ్‌లో నూతన న్యూ బ్రెజ్జా కారును సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుభాష్ గౌడ్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత, ఆకర్షణీయమైన డిజైన్, అత్యాధునిక భద్రతా ఫీచర్లతో రూపొందించిన న్యూ బ్రిజ్జా కారు మోమిన్‌పేట మండల కేంద్రముతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి రావడం ఆనందదాయకమన్నారు. వినియోగదారులు తమ అవసరాలకు అనుగుణంగా ఈ వాహనాన్ని ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు.వరుణ్ మోటార్స్ షోరూమ్ ప్రతినిధులు కారు ప్రత్యేకతలను వివరించి, వినియోగదారులకు టెస్ట్ డ్రైవ్ సౌకర్యం, ప్రత్యేక ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మహమ్మద్ అప్సర్, శోభన్, రమేష్, మేనేజర్ భరత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మధు, కరుణాకర్, టీంలీడర్ శివ శంకర్ రెడ్డి, రాంచందర్, ప్రశాంత్, వినయ్, వరుణ్ మోటార్ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.




# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

## -బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దయ్యాల కుమారస్వామి

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి,ప్రజాదర్బార్ జూలై 28: రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో మంగళవారం భువనగిరి పట్టణంలోని నవభారత్ డిగ్రీ కళాశాలలో 'ఫీజుల బకాయి--బీజేపీ లడాయి' కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 300 మంది విద్యార్థులతో సంతకాల సేకరణ చేపట్టారు.కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దయ్యాల కుమారస్వామి మాట్లాడుతూ,ఫీజు రీయింబర్స్‌మెంట్,స్కాలర్‌షిప్‌ల బకాయిల వల్ల వేలాది మంది విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.బకాయిల కారణంగా విద్యార్థుల సర్టిఫికెట్లు




నిలిపివేయడం,ఉన్నత విద్యకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని ఆరోపించారు.పెండింగ్ బకాయిలను పూర్తిస్థాయిలో విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో పట్టణ బీజేవైఎం అధ్యక్షుడు మామిడొజు పవన్,గుర్రం ప్రవీణ్ రెడ్డి,రావుల సంతోష్,నూదగాని ఉదయ్ సాయి,కొత్త శ్రవణ్,మధు,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతా ప్రమాణాలతో ఆసుపత్రి నిర్మాణం చేపట్టాలి

## - కోదాడ ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా/ కోదాడ/ జులై 28 (ప్రజాదర్బార్): ప్రజా సంక్షేమలో భాగంగా ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఇందులో భాగంగానే కోదాడ 100 పడకల అసూపత్రిని నిర్మిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.మంగళవారం కోదాడ ఏరియా అసూపత్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ కోదాడ 100 పడకల ఆసుపత్రిని నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలలో రాజీ పడొద్దని నాణ్యతలో ఏమైనా తేడాలు ఉంటే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రోగులకు ఇబ్బంది కలగకుండా మెట్ల నిర్మాణం



చేపట్టాలని సూచించారు. ఆసుపత్రిలోని వార్డులు,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించాల న్నారు. ఆస్పత్రికి సరిపడా పారిశుధ్య సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా అన్నారు. ఆసుపత్రుల్లో గర్భిణిలకు సాధారణ ప్రసవం జరిగేలా చుడాలని కలెక్టర్ సూచించారు.ఆర్డిఓ సూర్యనారాయణ, ఆస్పత్రి సూపర్డెంట్ దశరథ నాయక్, తహసిల్దార్ సంతోష్ కిరణ్ , డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కట్టంగూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

కట్టంగూర్ జులై 28 (ప్రజాదర్బార్) పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ అధికారులను ఆదేశించారు.కట్టంగూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల స్థితి, సీసీ కెమెరాల పనితీరు, స్టేషన్ నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు.పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, బెయిల్‌పై ఉన్న నేరస్థులపై నిరంతర నిఘా కొనసాగించడంతో పాటు, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై తరచూ నాకాబందీలు, వాహన తనిఖీలు నిర్వహించాలని సూచించారు.నేషనల్ హైవే పై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీటుబెల్ట్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, బ్లాక్‌స్పాట్‌ల వద్ద అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంచాలని సూచించారు.అలాగే సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, ఆన్‌లైన్ మోసాలపై వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి బాధితులకు అవసరమైన సహాయం అందించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సున్నితంగా స్వీకరించి చట్టపరమైన చర్యలను వేగవంతంగా చేపట్టాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది క్రమశిక్షణ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించే విధానంపై ప్రత్యేక దృష్టి సారించిన ఎస్పీ, అనంతరం స్టేషన్ సిబ్బందితో సమావేశమై శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర న్యాయం అందించడం ప్రతి పోలీసు అధికారి ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.



# వర్షంలోనూ.. వాహన తనిఖీలు

## - రహదారి భద్రతే ముఖ్యమన్న పసర ఎస్ఐ తాజుద్దీన్



గోవిందరావుపేట,జూలై 28 (ప్రజాదర్బార్): ఎండైనా వానైనా రహదారి భద్రతే ముఖ్యం అని పసర ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు. 163వ జాతీయ రహదారిపై పసర పోలీస్ స్టేషన్ సమీపంలో మంగళవారం వర్షం కురుస్తున్నప్పటికీ ఎస్ఐ తాజుద్దీన్ ఆదేశాల మేరకు పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. రహదారిపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా, వాహనాలకు సరైన ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయా లేదా అని పరిశీలించారు.అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన వివరాలను కూడా ఆరా తీశారు. రక్షకభటులు రాత్రైనా పగలైనా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా డేగ కన్నులతో పహారా కాస్తున్నారని ఎస్ఐ పేర్కొన్నారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. ఈ తనిఖీల్లో పసర సెకండ్ ఎస్ఐ రాజేందర్, ఎర్రయ్య, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కార్డియాక్ హెల్త్ క్యాంప్

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకుల విజ్ఞప్తి




నవాబుపేట, జూలై 28 (ప్రజా దర్బార్): నవాబుపేట మండల కేంద్రంలోని పాత గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో జెకె ట్రస్ట్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ మల్లికా హాస్పిటల్ సహకారంతో ఆదివారం ఉచిత మెగా కార్డియాక్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు.నిర్వాహకులు మాట్లాడుతూ గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ, వైద్య నిపుణుల సలహాలు, అవసరమైన ప్రాథమిక పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నవాబుపేట గ్రామస్తులతో పాటు ఆదివారం సంతకు వచ్చే ప్రజలందరూ ఈ ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నవాబుపేట గ్రామ సర్పంచ్ గీతారాణి, సుధాకర్ చారి, జెకె ట్రస్ట్ చైర్మన్, మాజీ మండల అధ్యక్షుడు నరసింహా చారి తదితరులు పాల్గొని ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

# ఎఫ్‌కే యాక్సెస్ డెంటల్ క్లినిక్ ప్రారంభించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి





మహబూబ్‌నగర్, ప్రజా దర్బార్ । జూలై 28: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని షాషాబ్ గుట్ట చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎఫ్‌కే యాక్సెస్ డెంటల్ క్లినిక్ & ఇంప్లాంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లినిక్‌ను ప్రారంభించిన ఆయన, క్లినిక్ యాజమాన్య బాధ్యులు షేక్ ఫరూక్ హుస్సేన్కు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు అందించారు. ప్రజలకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నాణ్యమైన దంత వైద్య సేవలను అందిస్తూ క్లినిక్ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం మాట్లాడుతూ, జిల్లాలో ఆధునిక వైద్య సేవలు విస్తరిస్తుండటం శుభపరిణామమని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన దంత వైద్యం అందించడం ద్వారా ఇటువంటి వైద్య సంస్థలు ఆరోగ్య రంగంలో విశిష్ట సేవలు అందిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లినిక్ సిబ్బంది, స్థానిక ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# తబ్లిఘి జమాత్ సమావేశానికి హాజరైన మాజీ మంత్రులు టి హరీష్ రావు లక్ష్మారెడ్డి శ్రీనివాస్ గౌడ్

## -- హైదరాబాద్ నగరం చాంద్రాయణ గుట్టలో జరిగిన సమావేశం



(ప్రజాదర్బార్/హైదరాబాద్/ మహబూబ్ నగర్): హైదరాబాద్ నగరంలోని కేంద్రాయన గుట్టలో నిర్వహించిన తబ్లికి జమాత్ సమావేశానికి మాజీ మంత్రులు డి హరీష్ రావు, సిహెచ్ లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ ,ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మత పెద్దలు నిర్వాహకులను మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు.

# ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించాలి

నిర్మల్,జూలై 28(ప్రజాదర్బార్, ప్రతినిధి) ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వర్షపాతం తగ్గుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పరిస్థితులకు అనుగుణంగా పంటల మార్పిడి పద్ధతులు అవలంబించేలా అవగాహన కల్పించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ కలెక్టర్లను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం సీఎస్ ఎల్ నినో ప్రభావం, ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటల సాగు, విపత్తుల నిర్వహణ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రభావాన్ని ముందుగానే అంచనా వేసి, రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై సూచనలు అందించాలని తెలిపారు. తక్కువ నీటి వినియోగంతో సాగు చేయగల పంటలను ప్రోత్సహించాలని, రైతులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పంటలను మార్చుకునేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు.క్షేత్రస్థాయిలో ఎలాంటి విపత్తులు సంభవించినా వెంటనే స్పందించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విపత్తులు సంభవించినప్పుడు చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి ఈ టెలీ కాన్ఫరెన్స్ లో కలెక్టర్ భవేశ్ మిశ్రా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, సీపీఓ గంగారెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ లయన్స్ క్లబ్ కార్యవర్గ ప్రమాణ స్వీకరోత్సవం

నిర్మల్, జులై 28(ప్రజాదర్బార్) ఖానాపూర్ పట్టణంలోని పి.ఆర్.టి.యు భవన్ లో మంగళవారం సాయంత్రం 2026-27 లయన్స్ క్లబ్ ఆఫ్ ఖానాపూర్ 20వ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. అధ్యక్షుడు కె.సన్నిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాస్ట్ జిల్లా గవర్నర్ బసవేశ్వర్ రావు హాజరై ప్రధాన ప్రసంగం చేశారు.ప్రపంచంలో ఏ స్వచ్ఛంద సంస్థ చేయని కార్యక్రమాలను లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా చేయటం జరుగుతుందని వివరించారు.తాము సమాజానికి సేవ చేస్తే భగవంతుడు తమ కుటుంబానికి ఎనలేని మేలు చేస్తారని వివరించారు. లయన్స్ ఇంటర్నేషనల్ ద్వారా చేస్తున్న సేవాకార్యక్రమాల గుర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ లయన్ వి.లక్ష్మి 2026-27 కార్యవర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు. కొత్తగా చేరిన సభ్యులు కిషన్ ,డాక్టర్ సాయికేతన్ రెడ్డి, డాక్టర్ శివకుమార్,డాక్టర్ సుదర్శన్, బెజ్జారపు రాజేశ్వర్ లకు పిన్ అమర్చి ఇన్డక్షన్ ఆఫీసర్ పి.సుధీర్ బాబు క్లబ్ లోకి ఆహ్వానించారు. రిటైర్డ్ జిల్లా రవాణా అధికారి అజ్మీర శ్యామ్ నాయక్, లోక్ జాగరణ్ దినపత్రిక సంపాదకులు అల్వాల హన్మంతు, రీజియన్ చేర్మెన్ జ్ఞానసాగర్ రెడ్డి, జిల్లా జాయింట్ క్యాబినెట్ సెక్రటరీ ఎం.రాజన్న, జోన్ చేర్మెన్ చంద్ర మోహన్ రెడ్డి,రీజియన్ సెక్రటరీ చాకు లింగం, ఏరియా కో-ఆర్డినేటర్ కె.గంగారెడ్డి, క్లబ్ కార్యదర్శి రాచమల్ల రాజశేఖర్, కోశాధికారి పి.రాంచందర్,ప్రోగ్రామ్ చేర్మన్ కారింగుల వెంకటేశ్వర్లు,కో-చేర్మెన్ ఏ.సంజీవరావు,మాస్టర్ ఆఫ్ సెరమనీ పాలెపి సుదర్శన్,కొండాడి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జైపాల్ రెడ్డి గారి సేవలు చిరస్మరణీయం

# టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి

## జేపీఎన్‌సీఈలో మాజీ కేంద్ర మంత్రి ఎస్. జైపాల్ రెడ్డి 7వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహణ- విశ్రాంత అధ్యాపకులకు స్మారక స్ఫూర్తి పురస్కారాలు




మహబూబ్‌నగర్, రూరల్ ప్రజా దర్బార్ । జూలై 28: మహబూబ్‌నగర్ పట్టణంలోని ధర్మాపూర్‌లో గల జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఉత్తమ పార్లమెంటేరియన్, మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ ఎస్. జైపాల్ రెడ్డి గారి 7వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఛైర్మన్ కె.ఎస్. రవికుమార్ ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ మిథున్ రెడ్డి, కళాశాల ప్రాంగణంలోని స్వర్గీయ జైపాల్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ, జైపాల్ రెడ్డి గారు తెలంగాణకే కాకుండా దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప పార్లమెంటేరియన్ అని కొనియాడారు. విలువలతో కూడిన రాజకీయాలు, ప్రజాస్వామ్యంపై అచంచల విశ్వాసం, దేశాభివృద్ధి పట్ల ఆయన చూపిన నిబద్ధత నేటి రాజకీయ నాయకులకు, యువతకు ఆదర్శప్రాయమని అన్నారు. అద్భుతమైన వాగ్ధాటి, స్పష్టమైన ఆలోచనా విధానం, పార్లమెంటరీ సంప్రదాయాల పట్ల ఆయనకున్న గౌరవం, ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. జైపాల్ రెడ్డి ఆశయాలను, ప్రజాసేవా స్ఫూర్తిని కొనసాగించడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం విద్యా రంగానికి విశేష సేవలందించిన విశ్రాంత అధ్యాపకులు శ్రీ రావూరి సూర్యనారాయణ మరియు శ్రీ ఆలూరి గంగయ్యలకు "స్మారక స్ఫూర్తి పురస్కారాలు" అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొని స్వర్గీయ ఎస్. జైపాల్ రెడ్డి గారికి ఘన నివాళులు అర్పించారు.

# "గ్రామీణ సంప్రదాయాలకు ప్రతీకగా సీత్లా పండుగ"



శామీర్ పేట,జూలై 29 ( ప్రజా దర్బార్): మూడుచింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మాపూర్ తండాలో సీత్లా పండుగను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ జాము రవి ముఖ్య అతిథిగా హాజరై గ్రామ ప్రజలతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడి పంటలతో సమృద్ధి కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జాము రవి మాట్లాడుతూ... గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఐకమత్యంతో పండుగలను నిర్వహించడం సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మణ్, హీరాలాల్, వెంకటేష్, సికిందర్, నందం, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంబేద్కర్ కళాభవనానికి రూ.1.90 కోట్ల మంజూరు

## - సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి పాలాభిషేకంతో కృతజ్ఞతలు- మిడ్జిల్‌లో అంబేద్కర్ విజ్ఞాన సేవా సమితి ఆధ్వర్యంలో సంబరాలు



మిడ్జిల్ జులై 28 ( ప్రజా దర్బార్ ): మిడ్జిల్ మండల ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం సమీపంలో అంబేద్కర్ కళాభవనం నిర్మాణానికి రూ.1.90 కోట్ల నిధులు మంజూరు చేయడంతో మండలంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి చిత్రపటాలకు అంబేద్కర్ విజ్ఞాన సేవా సమితి సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ, మిడ్జిల్ మండల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న అంబేద్కర్ కళాభవనం నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం, విద్యాభివృద్ధికి ప్రతీకగా నిలిచే ఈ కళాభవనం భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా నిర్మించబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అంబేద్కర్ కళాభవనం కేవలం ఒక భవనం మాత్రమే కాకుండా విద్యా, సామాజిక, సాంస్కృతిక, ప్రజా చైతన్య కార్యక్రమాలకు వేదికగా నిలవాలని కోరారు. విద్యార్థులకు అవగాహన సదస్సులు, యువతకు శిక్షణా కార్యక్రమాలు, సామాజిక సమావేశాలు, సాంస్కృతిక వేడుకలు నిర్వహించేందుకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను భావితరాలకు చేరవేసే విజ్ఞాన కేంద్రంగా ఇది రూపుదిద్దుకోవాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ విజ్ఞాన సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ, సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు కల్పించాలనే డాక్టర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కళాభవనం ద్వారా వివిధ ప్రజాహిత కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. సామాజిక చైతన్యం, విద్యా వికాసం, రాజ్యాంగ విలువల పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తోందని, మిడ్జిల్ మండలానికి ఈ కళాభవనం ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకురానుందని నాయకులు పేర్కొన్నారు. నిధుల మంజూరులో ప్రత్యేక చొరవ చూపిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి, స్థానిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధులు సాధించిన జడ్చర్ల ఎమ్మెల్యే శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డికి మండల ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలుతెలియజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎద్ల శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.డి. గౌస్ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్,అంబేద్కర్ విజ్ఞాన సేవా సమితి అధ్యక్షులు బి దేవయ్య గౌరవ అధ్యక్షులు బి బాలయ్య విగ్రహ స్థాపన కమిటీ అధ్యక్షులు శారద వెంకటయ్య ఉపాధ్యక్షులు బి బుచ్చయ్య సీనియర్ నాయకులు బి దానియేల్, బి రాములు, మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ సంపత్ కుమార్, బర్గల ఆదాం, బి వెంకటయ్య, వెలుగు సిసి బి శ్రీనివాసులు పి ప్రతాప్ బి నరసింహ మిడ్జిల్ ఉప సర్పంచ్ మమత మన్యం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బంగారు సాయిలు గడ్డల విజయ్ కుమార్ గడ్డల రాజేష్ కుమార్ చుక్కయ్య వెంకటయ్య వెంకటేష్ గౌడ్ కొత్తూరు రాములు శ్రీశైలం యాదవ్ గిరిజన నాయకులు శంకర్ నాయక్ శ్రీనివాస్ నాయక్ శ్రీను నాయక్ భాస్కర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భాస్కర్ నరేందర్ రెడ్డి కోట్ల పర్వతాలు గోదా కృష్ణ యాదవ్ ఉస్మాన్ బాలస్వామి లింగం అశోక్ గడ్డాల రాజేష్ పసుల శివ బరిగెల నరసింహ తదితరులు పాల్గొన్నారు

## బేటీ బచావో - బేటీ పడావో నిధులతో బాల భవన్ విద్యార్థులకు హైదరాబాద్ విహారయాత్ర: జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, ప్రజాదర్బార్ ప్రతినిధి:మహిళా శిశు సంక్షేమ శాఖ పరిధిలోని మహిళా సాధికారత కేంద్రం (డిస్ట్రిక్ట్ హబ్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ ఉమెన్) ఆధ్వర్యంలో, 'బేటీ బచావో - బేటీ పడావో' నిధులను వినియోగిస్తూ జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నందలాల్ పవార్ ఐఏఎస్ గారి ఆదేశాలతో హైదరాబాద్ బాల భవన్ విద్యార్థినుల కోసం విహారయాత్ర ఏర్పాటు చేశారు. ఈ విహారయాత్రకు బయలుదేరుతున్న బాల భవన్ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ శ్రీ తేజస్ నందలాల్ పవార్ గారి చేతుల మీదుగా ఆయన ఛాంబర్ లో విద్యార్థినులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వికాసానికి, మానసిక ఉల్లాసానికి ఇటువంటి విహారయాత్రలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా విద్యార్థులు చారిత్రక, సాంస్కృతిక మరియు విజ్ఞాన సంబంధిత ప్రాంతాలను సందర్శించి కొత్త విషయాలను నేర్చుకోవాలని ఆకాంక్షించారు. ఆడపిల్లల చదువు, వారి సాధికారతే లక్ష్యంగా 'బేటీ బచావో - బేటీ పడావో' కార్యక్రమం ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కె నర్సింహారావు , ఏసీడీపీవో కిరణ్మయి, డీసీపీవో రవికుమార్ మహిళా సాధికారత కేంద్ర జిల్లా కో ఆర్డినేటర్ చైతన్య మరియు సిబ్బంది, బాలభవన్ సిబ్బంది,విద్యార్థులు ఉన్నారు

# లంబాడి హక్కుల పోరాట యోధుడు విస్లావత్ చందర్ నాయక్‌కు డా. బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు

నవాబుపేట, జూలై 29 (ప్రజా దర్బార్): నవాబుపేట మండలం కొల్లూరు గ్రామపంచాయతీ పరిధిలోని సత్రోనిపల్లి తాండాకు చెందిన లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్ ప్రతిష్ఠాత్మక డా. బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు--2026ను అందుకున్నారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొనగా, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, రాష్ట్ర అధ్యక్షుడు ఎం.ఎం. గౌతమ్ చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ, 1997 నుంచి విస్లావత్ చందర్ నాయక్ లంబాడి తండాల సమస్యల పరిష్కారం కోసం నిరంతరంగా పోరాడుతున్నారని తెలిపారు. తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని ఉద్యమించడం, బాల కార్మిక నిర్మూలనకు కృషి చేయడం, తాండాల్లో పసిపిల్లల విక్రయాలను అరికట్టేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వంటి అనేక సామాజిక



సేవల్లో ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. అలాగే మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో చందర్ నాయక్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో గత 15 సంవత్సరాలుగా అంబేద్కర్ జాతర నిర్వహణలో ఆయన సేవలు ప్రశంసనీయమని, విద్య ద్వారానే బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో మార్పు సాధ్యమనే సందేశాన్ని సమాజంలో విస్తృతంగా ప్రచారం చేశారని తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తూ సమాజానికి విశిష్ట సేవలందించినందుకు గత రెండేళ్లుగా నిర్వహించిన సర్వే ఆధారంగా 2026 సంవత్సరానికి డా. బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డుకు విస్లావత్ చందర్ నాయక్‌ను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ అవార్డు అందుకోవడంతో నవాబుపేట మండలంతో పాటు లంబాడి సమాజంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# బిజెపి ఓబీసీ మోర్చా మేడ్చల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వల్లపు జగన్ యాదవ్ నియామకం



(ప్రజాదర్బార్ /ఉప్పల్) బిజెపి ఓబీసీ మోర్చా మేడ్చల్ అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రామంతపూర్ కి చెందిన వల్లపు జగన్ యాదవ్ నియమితులయ్యారు. మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జె.కె.శేఖర్ యాదవ్ జగన్ యాదవ్ను మేడ్చల్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జగన్ యాదవ్ మాట్లాడుతూ తమను బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు శేఖర్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ తదితర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# లోన్ మాయలో మహిళకు సైబర్ షాక్

బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ జులై 28 త్వరగా లోన్ ఇప్పిస్తామని నమ్మించి ఓ మహిళ నుంచి వ్యక్తిగత వివరాలు సేకరించిన సైబర్ నేరగాళ్లు, అనంతరం ఆమె ఫొటోను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తామని బెదిరిస్తూ రూ.6.70 లక్షలు కాజేసిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని గౌతాపురం కాలనీలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఎస్సై మేడాప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం, లోన్ మంజూరు చేస్తామని చెప్పిన గుర్తుతెలియని వ్యక్తులు బాధితురాలి ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఫొటోతో పాటు ఇతర వ్యక్తిగత వివరాలను తీసుకున్నారు. కొద్దిరోజుల తర్వాత ఆమె ఫొటోను మార్ఫింగ్ చేసి వాట్సాప్ ద్వారా పంపిస్తూ, డబ్బులు ఇవ్వకపోతే సోషల్ మీడియా గ్రూపుల్లో వైరల్ చేస్తామని బెదిరించారు. దీంతో తీవ్ర భయాందోళనకు గురైన మహిళ విడతల వారీగా మొత్తం రూ.6.70 లక్షలను నిందితులు సూచించిన ఖాతాలకు బదిలీ చేసినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న బూర్గంపహాడ్ పోలీసులు వెంటనే స్పందించి బ్యాంకు అధికారులతో సమన్వయం చేసి, అందులో రూ.3.20 లక్షలను హోల్డ్ చేయించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. నిందితులను త్వరలోనే గుర్తించి అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా బూర్గంపహాడ్ ఎస్ఐ మేడాప్రసాద్ మాట్లాడుతూ, లోన్, ఉద్యోగం, బహుమతి, పెట్టుబడులు వంటి పేర్లతో వచ్చే అపరిచితుల కాల్స్, మెసేజ్‌లను గుడ్డిగా నమ్మవద్దన్నారు. ఆధార్, పాన్, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, వ్యక్తిగత ఫొటోలు ఎట్టి పరిస్థితుల్లోనూ తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని సూచించారు.మార్ఫింగ్ ఫొటోలు లేదా వీడియోలతో బెదిరింపులకు గురైనా భయపడకుండా వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ను సంప్రదించాలని కోరారు.

# తెలంగాణ రక్షణ సేన పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ ఇంఛార్జిగా యారం శ్రీనివాస్ రెడ్డి నియామకం

సూర్యాపేట జిల్లా/హుజుర్నగర్, జులై 28(ప్రజాదర్బార్): తెలంగాణ రక్షణ సేన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిల నియామక ప్రక్రియ లో భాగంగా హుజూర్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి గా యారం శ్రీనివాస్ రెడ్డిని నియమించారు ఈ సందర్భంగా యారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నా పై నమ్మకంతో నియోజకవర్గ ఇంచార్జి గా నియమించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారు ఇచ్చే కార్యాచరణను అమలు చేస్తూ నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారుప్రతి ఊరికి ప్రతి గడపకు తెలంగాణ రక్షణ సేన (౧౨హా)



పార్టీ జెండాను, పార్టీ సిద్ధాంతాలను పరిచయం చేస్తానని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గ గెలుపే ధ్యేయంగా పని చేస్తానని కవితని ముఖ్యమంత్రిని చేయడమే మా లక్ష్యం అని తద్వారా తెలంగాణ అభివృద్ధి చెందుతుందని పేద బడుగు బలహీనర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు.

# 13 కి.మీ. దూరంలోని పంచాయతీతో అవస్థలు...

చిట్యాల, జూలై 28, ప్రజా దర్బార్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామాన్ని సమీపంలోని గోపాలపూర్ గ్రామపంచాయతీలో విలీనం చేయాలని కోరుతూ గ్రామస్తులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం వెంకటేశ్వర్లపల్లి ముచినిపర్తి గ్రామపంచాయతీ పరిధిలో ఉండగా, ఆ గ్రామపంచాయతీ కేంద్రం సుమారు 13 కిలోమీటర్ల దూరంలో ఉంది. అయితే గోపాలపూర్ గ్రామం మాత్రం కేవలం 200 మీటర్ల దూరంలోనే ఉండటంతో పంచాయతీ సేవలు, అభివృద్ధి పనులు, పరిపాలనా అవసరాల కోసం గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఈ సమస్యను పలుమార్లు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు,



నాయకులు కలిసి జిల్లా కలెక్టర్, ఆర్డీవో, చిట్యాల తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. వెంకటేశ్వర్ల పల్లిని గోపాలపూర్ గ్రామపంచాయతీలో విలీనం చేసేలా ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. గ్రామాన్ని సమీప గ్రామపంచాయతీలో కలిపితే ప్రజల పరిపాలనా ఇబ్బందులు తొలగడంతో పాటు అభివృద్ధి పనులు కూడా వేగవంతమవుతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ దబ్బెట రమేష్ చిట్యాల మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు కామిడీ రత్నాకర్ రెడ్డి అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి పుల్ల మల్లయ్య నాయకులు దబ్బేట రవి గ్రామస్తులు శ్రీరామ్ రాజేందర్ వనపర్తి స్వామి శ్రీరామ్ స్వామి మూత రమేష్ శ్రీరామ్ నరసయ్య పాల్గొన్నారు.

## బీసీ బాలికల హాస్టల్‌ను సందర్శించిన సర్పంచ్



ఆత్మకూర్(ఎం),ప్రజాదర్బార్ జూలై 28: ఆత్మకూర్ మండల కేంద్రంలోని బీసీ బాలికల హాస్టల్‌ను గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్,డీబీసీడీఓ సుబ్బారెడ్డితో కలిసి మంగళవారం సందర్శించారు. హాస్టల్‌లో విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి,రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అవసరమైన వసతులు కల్పిస్తోందని తెలిపారు. అనంతరం విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేసి,ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్,వార్డు సభ్యుడు బూడిద శేఖర్,వార్డెన్ లు స్వప్న,సునీల్ కుమార్,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## రాజాపూర్ మండలంలో బీజేపీ ఆధ్వర్యంలో

# సర్ పై అవగాహన కార్యక్రమం

రాజాపూర్, జూలై 28 (ప్రజాదర్బార్): రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు మంగళవారం రాజాపూర్ మండల బీజేపీ ఆధ్వర్యంలో సర్-ఓటు హక్కు వినియోగించుకోవడం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మండలంలోని కుచర్కల్, చిన్నవెల్లి, తిరుమలాపూర్, రాజాపూర్ తో పాటు మొత్తం 9 బూతుల్లో పర్యటించి ఓటర్లకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ సర్ కు చివరి తేదీ 03/08/2026 వరకు ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పకుండా సరి చూసుకోవాలని తెలిపారు.ఇప్పటివరకు వంద శాతం సర్ కార్యక్రమాన్ని పూర్తి చేసిన బూత్ లెవెల్ అధికారులను శాలువాతో సన్మానించారు. అలాగే మండల స్థానిక ఎమ్మార్లో ను సంప్రదించి ప్రతి గ్రామంలో ఎంత శాతం పూర్తయిందనే వివరాలను సేకరించారు.ఇంకా సర్ పూర్తి కానీ గ్రామాలను గుర్తించి,అక్కడ బీజేపీ కార్యకర్తల ద్వారా సంబంధిత ఓటర్ల వివరాలు సేకరించి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని రాజాపూర్ మండల బీజేపీ తరఫున తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల









ఇన్చార్జి మరియు ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సామల నాగరాజు,మండల అధ్యక్షులు ఆనంద్,రాజాపూర్ సర్పంచ్ రామకృష్ణ,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వనపర్తి నర్సింలు,అలాగే సీనియర్ నాయకులు పల్లె శేఖర్, బాల గౌడ్, అరుణ్ రెడ్డి, తిరుమలాపూర్ ఉపసర్పంచ్ రాంచందర్, చిన్నవెల్లి మాజీ ఉపసర్పంచ్ మల్లేష్, ఇబ్రహీంపల్లి బూత్ అధ్యక్షులు తరుణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న యువకుడు

యాదాద్రి(బీబీనగర్) జులై 28 ప్రజాదర్బార్ : ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బీబీనగర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కడెం రమేష్ తన పెద్ద కొడుకు అయిన కడెం భాను ప్రసాద్ (17) ఘట్కేసర్ లోని శ్రీ చైతన్య కాలేజ్ నందు ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. గత కొంతకాలంగా మానసికంగా ఇబ్బంది పడుతున్న భాను ప్రసాద్ కళాశాలకు సెలవు ఉన్నందున ఇంటికి రావడం జరిగింది. సోమవారం ఉదయం 10 గంటల 30 నిమిషాల సమయంలో ఇంటిలోని బెడ్రూంలో సీలింగ్ ఫ్యాన్ కి కేబుల్ వైర్ తో ఉరివేసుకోగా వెంటనే ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవా రం ఉదయం 10 గంటల సమయంలో చనిపోవడం జరిగిందని మృతుని తండ్రి కడెం రమేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బీబీనగర్ ఎస్ హెచ్ ఓ ఎం ప్రభాకర్ రెడ్డి తెలిపారు.



## అర్ధరాత్రి అప్రమత్తతతో వ్యక్తి ప్రాణాలు కాపాడిన రాజాపూర్ పోలీసులు

### - సాంకేతిక పరిజ్ఞానంతో లొకేషన్ ట్రేస్ చేసి ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్న పోలీసు సిబ్బంది-విధి నిర్వహణలో అప్రమత్తత కనబరిచిన రాజాపూర్ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్

రాజాపూర్ ,జులై 28 (ప్రజాదర్బార్): రాజాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిరోజులాగే సోమవారం అర్ధరాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న బ్లూ కోల్ట్ సిబ్బంది అప్రమత్తతతో ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడారు.27/28-07-2026 మధ్యరాత్రి సుమారు 1.00 గంటల సమయంలో రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన టంకరి రాజేష్ తండ్రి యాదయ్య కుటుంబ కలహాల కారణంగా ఇంటి నుండి వెళ్లిపోయి తన భార్యకు ఫోన్ చేసి తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు చెప్పాడు. దీంతో ఆందోళనకు గురైన అతని భార్య తన ఇద్దరు చిన్న పిల్లలతో కంగారుగా వెతుకుతుండగా, పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పీసీ-1170 సత్యనారాయణ గౌడ్ ఆమెను గమనించి వివరాలు తెలుసుకున్నారు.వెంటనే ఆమె వద్ద నుంచి రాజేష్ మొబైల్ నంబర్ సేకరించి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అతని లొకేషన్‌ను గుర్తించారు. అనంతరం పెట్రోలింగ్ సిబ్బంది అయిన పీసీ-1170 సత్యనారాయణ గౌడ్, హోంగార్డ్-639 ఖాజా ఖలీముద్దీన్ మరియు పెట్రోల్ మొబైల్ హోంగార్డ్-665 డ్రైవర్ నరేందర్ తక్షణమే




సంఘటనా స్థలానికి చేరుకుని రైల్వే పట్టాలపై ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న రాజేష్‌ను సురక్షితంగా కాపాడి, కౌన్సెలింగ్ అనంతరం అతని కుటుంబ సభ్యులకు అప్పగించారు.సమయస్ఫూర్తితో స్పందించి ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడిన రాజాపూర్ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ అభినందిస్తూ, ఇలాంటి మానవతా దృక్పథంతో విధులు నిర్వహించడం పోలీసు శాఖకు గర్వకారణమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జానకి మాట్లాడుతూ కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు లేదా వ్యక్తిగత ఒత్తిళ్లు జీవితానికి ముగింపు కావు. ఏ సమస్యకైనా పరిష్కారం ఉంటుంది. ఆత్మహత్య అనేది శాశ్వత పరిష్కారం కాదు. ఇలాంటి ఆలోచనలు వచ్చినప్పుడు వెంటనే కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా పోలీసులను సంప్రదించండి. సమయానికి తీసుకున్న ఒక నిర్ణయం విలువైన ప్రాణాలను కాపాడుతుంది.

## రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి - జిల్లా కలెక్టర్

నల్లగొండ జులై 28 (ప్రజాదర్బార్) ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటల వైపు వెళ్లాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. కొంతమంది రైతులు ఇదివరకే పత్తి, కంది వంటి పంటలు సాగు చేయడం జరిగిందని, అలాంటి పంటల్లో అంతర పంటలు వేసుకోవాలని,తద్వారా పంటల సాగు ఖర్చు తగ్గుతుందని తెలిపారు.మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ నిర్వహించిన "రైతు నేస్తం 100 వ ఎపిసోడ్" కార్యక్రమానికి హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరు కాగా, జిల్లాలోని దోమలపల్లి రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.అనంతరం జిల్లా కలెక్టర్ కార్యక్రమానికి హాజరైన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అల్పపీడనద్రోణి వల్ల సెప్టెంబర్ మాసంలో కూడా వర్షాలు వచ్చే అవకాశం లేదని, అంతేకాక ఎగువ న ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర లలో కూడా వర్షాలు లేనందున, శ్రీశైలం ప్రాజెక్టు నిండే అవకాశం లేదని,అందువల్ల నల్గొండ జిల్లాకు జీవనాధారమైన నాగార్జునసాగర్, ఏ ఎంఆర్పి ప్రాజెక్టులు కూడా నిండే పరిస్థితి లేదని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని వాస్తవ పరిస్థితులను గమనించి ఆరు తడి పంటలు వేసుకోవాలని చెప్పారు. ఇదివరకే పత్తి,కంది పంటలు వేసుకున్న వారు అంతర పంటలు వేసుకోవచ్చని సూచించారు. వీటితోపాటు, ఉద్యాన పంటలు, కూరగాయల సాగు చేయవచ్చని, ప్రభుత్వం సబ్సిడీపై బిందు పరికరాలను అందజేస్తుందని తెలిపారు.

# ఇంకుడు గుంతలతో "భూగర్భ జలసిరి"

## - అధికారులు సమన్వయంతో పనిచేయాలి : మంత్రి సీతక్క




ములుగు జిల్లా ప్రతినిధి, జులై 28(ప్రజాదర్బార్): వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జలసిరి కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ములుగు జిల్లా ములుగు, మల్లంపల్లి మండలాల్లో జరిగిన సర్వసభ్య సమావేశాలు, జలసిరి అవగాహన సదస్సులకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. "ఇంటింటికి ఇంకుడు గుంత -- ఊరి కోసం ఊటకుంట -- పంట కోసం పంటకుంట" అనే నినాదంతో ప్రతి గ్రామంలో విస్తృతంగా పనులు చేపట్టాల ని పిలుపునిచ్చారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, అందుకే ముంద స్తుగా జలసిరిని ప్రారంభించామని వివరించారు.గ్రామాల సమస్యలను మండల స్థాయిలోనే చర్చించి పరిష్కరించేందుకు ప్రతి రెండు నెలలకు ఒకసారి సర్వసభ్య సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు.రాబోయే రెండు రోజుల్లో గ్రామసభలు నిర్వహించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనులను గ్రామస్థాయిలోనే తీర్మానించాలని సూచించారు. పంచాయతీ భవనాలు, మహిళా సంఘ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, రైతు పొలాల్లో వ్యక్తిగత ఆస్తులు, పశువుల పాకలు, మిల్క్ షెడ్లు,పంటకుంటల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.జలసిరి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ "మన ఇంటి సిరి"గా భావించి భాగస్వాములు కావాలని కోరారు. మహిళా సంఘాల సభ్యులు,మహిళా రైతులు ఈ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.నిర్మాణ దశలో ఉన్న మహిళా సంఘ భవనాలు మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకలని, వాటి పురోగతిపై సర్పంచులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరానికి మించి నీటిని వాడొద్దని సూచించారు.ఉపాధి హామీ ద్వారా జలసిరి పనులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ జవాబుదారీతనంతో పనిచేయాలని ఆదేశించారు.అనంతరం మంత్రి జలసిరి కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం.సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, పలువురు సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

## సిత్ల పండుగలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి



యాదాద్రి(బీబీనగర్) జులై 28 ప్రజాదర్బార్ : బీబీనగర్ మండలం మాదారం గ్రామ పరిధిలో గల మాదారం తండా లో జరగుతున్న సిత్ల పండుగలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ప్రత్యేక వస్త్రధారణతో పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదారం సర్పంచ్ మందడి వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



యాదాద్రి(బీబీనగర్) జులై 28 ప్రజాదర్బార్ : బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు గ్రామానికి చెందిన గొట్టేముక్కల సుగుణమ్మ అనారోగ్యంతో ఇటీవల మరణించడం జరిగింది. విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి సహకారంతో నిరుపేద మృతురాలి కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయంతో పాటు గూడూరు గ్రామపంచాయతీ పాలకవర్గం తరపున ఎనిమిది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గ్రామ సర్పంచ్ బింగి అలివేలు శ్రీనివాస్ మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేసి, మనోధైర్యాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు రామిడి కుమార్ రెడ్డి, తూర్పునూరి అశ్విని బాలరాజు గౌడ్, దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్, కసగోని అరుణ సత్యం గౌడ్, అంకర్ల శ్రీనివాస్, దొనకొండ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## పేదల కాలనీ రోడ్డుపై కన్నేసిన బడా నిర్మాణ సంస్థ..?

గండిపేట్,జూలై 28 (ప్రజాదర్బార్)మండలం పుప్పాలగూడ నెమలి నగర్ రాజీవ్ గృహకల్ప కాలనీలోని ప్రభుత్వ సీసీ రోడ్డును ఏఎస్బీఎల్ అనే బడా నిర్మాణ సంస్థ ధ్వంసం చేసి కబ్జా చేసేందుకు యత్నిస్తోందని సీపీఎం గండిపేట మండల కమిటీ సభ్యుడు జి.నాగేష్ గౌడ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేదల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ రోడ్డును బహుళ అంతస్తుల నిర్మాణానికి అడ్డుగా ఉందనే కారణంతో పగలగొట్టారని విమర్శించారు.

# జగిత్యాలలో త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

## -స్కూల్ బస్సును ఢీకొట్టిన ఆర్టీసీ అద్దె బస్సు.. ఇద్దరు విద్యార్థులకు స్వల్ప గాయాలు



జగిత్యాల, జూలై 28,(ప్రజాదర్బార్) జగిత్యాల జిల్లా కేంద్రంలోని యవార్ రోడ్డులో మంగళవారం పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. ఓ ప్రైవేట్ పాఠశాలకు చెందిన స్కూల్ బస్సును ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొట్టడంతో ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో స్కూల్ బస్సు స్వల్పంగా దెబ్బతినగా, ఆర్టీసీ అద్దె బస్సు ముందు భాగం తీవ్రంగా దెబ్బతింది. బస్సు ముందున్న అద్దాలు పూర్తిగా పగిలిపోయాయి. ప్రమాదం జరిగిన సమయంలో స్కూల్ బస్సులో మొత్తం 26 మంది విద్యార్థులు ఉన్నారు. వీరిలో ఇద్దరు విద్యార్థులకు స్వల్ప గాయాలు కావడంతో వెంటనే సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. మిగిలిన విద్యార్థులు సురక్షితంగా బయటపడటంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనతో కొంతసేపు ఆ ప్రాంతంలో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

# రైతులు ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి - జిల్లా కలెక్టర్

నల్లగొండ జులై 28 (ప్రజాదర్బార్)వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగు చేసే పంటల వైపు జిల్లా రైతులు మొగ్గు చూపాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఐఏఎస్ అన్నారు.మంగళవారం ఆయన నల్లగొండ మండలం ,కంచనపల్లి గ్రామంలో కంది పంటను సాగు చేసిన రైతుల వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆరు తడి పంటలు సాగు చేస్తున్నందుకు రైతులను అభినందించారు.జిల్లా రైతులు వ్యవసాయ అధికారుల సూచనలను పాటిస్తూ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా కంది, పెసర, మినుము, నువ్వులు, జొన్న, సజ్జ వంటి ఆరుతడి పంటలను సాగు చేసి నీటి వినియోగాన్ని తగ్గిస్తూ స్థిరమైన ఆదాయాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ వానాకాలంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను సాగు చేయాలని ,వరి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు.ఈ మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా రైతులకు అవగాహన కార్యక్రమా లు విస్తృతంగా నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు.ఈ సందర్భంగా డ్రాగన్ ఫ్రూట్ రైతు అజేందర్ రెడ్డి, కంది రైతు దంపతులు అంజయ్య పార్వతమ్మ లను సన్మానించారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, ఉద్యాన శాఖ డిడి శేఖర్, తదితరులు ఉన్నారు.

